

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**కల్హేర్, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బేతయ్య నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.

వివరాలు 2లో



# సంగారెడ్డి మెదక్

సోమవారం 07 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:10




# కాంగ్రెస్ హామీలపై ఆటో కార్మికుల సమర శంఖం

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..
## - వేలాది ఆటోలతో బీహెచ్‌ఈఎల్ నుంచి ఇస్నాపూర్ వరకు ప్రదర్శన



**పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ ఆటో కార్మికులు ఆదివారం ఆందోళనకు దిగారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలాది ఆటోలతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ అశోక్‌నగర్, బీరంగూడ, రామచంద్రాపురం, పటాన్‌చెరు, ముత్తంగి మీదుగా ఇస్నాపూర్ వరకు సాగింది. ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మిగతా 2 లో



# కాంగ్రెస్ హామీలపై ఆటో కార్మికుల సమర శంఖం

మొదటిపేజీ తరువాయి

### 12 వేల సాయం ఇవ్వాలి

ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించడం ద్వారా ఆటో కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆటో కార్మికుడికి వెంటనే రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.ఆటో కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరిన్ని ఉద్యమాలు చేపడతామని నాయకులు తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వం స్పందించాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.






# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి



ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై, బేతయ్య కుటుంబ సభ్యులను అభినందించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్‌సింగ్, మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అలీ, మాజీ సర్పంచ్ పండరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రామ్‌రెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో కలిసి బేతయ్య కుటుంబాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, సాయిలు, రాములు, పిరయ్య, గోపాల్, దేవయ్య, భూపతి తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో రాత్రివేళ రోడ్లపై ఖాకీ పహారా

## - అనుమానితులపై ప్రత్యేక దృష్టి..నేరాలకు చెక్ పెట్టే దిశగా అడుగులు

## - తూప్రాన్ సీఐ వెంకటరాజా గౌడ్






**తూప్రాన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 06:**

తూప్రాన్ పట్టణంలో నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇటీవల చోటుచేసుకున్న దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు ఫుల్‌స్టాప్ పెట్టడంతో పాటు రాత్రివేళల్లో ప్రజలకు మరింత భద్రత కల్పించేలా పోలీసులు ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టారు.తూప్రాన్ సీఐ వెంకటరాజా గౌడ్ ఆదేశాల మేరకు ఎస్ఐలు గంగరాజు, జ్యోతి పోలీసు బృందాలతో కలిసి శనివారం అర్ధరాత్రి నుంచి పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, కాలనీలు, శివారు ప్రాంతాలతో పాటు అనుమానాస్పదంగా ఉండే ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.నర్సాపూర్ రోడ్‌తో పాటు పట్టణంలోకి వచ్చే, బయటకు వెళ్లే వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వివరాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా గుర్తించిన 6 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కూడా పోలీసులు కఠినంగా వ్యవహరించారు. తనిఖీల్లో పట్టుబడిన నలుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఫింగర్‌ప్రింట్లతో నేరస్తులపై నిఘాగతంలో జరిగిన దొంగతనాలు, ఇతర నేరాలకు సంబంధించిన కేసుల నేపథ్యంలో ఫింగర్‌ప్రింట్ నిపుణుల సహకారంతో 10 మంది అనుమానితులను పరిశీలించారు. వారి వివరాలతో పాటు ఫింగర్‌ప్రింట్లను సేకరించి సంబంధిత డేటాతో సరిపోల్చే ప్రక్రియ చేపట్టారు.నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు, వాహనాల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. అవసరమైన ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను కూడా పెంచారు.ఈ సందర్భంగా సీఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ, తూప్రాన్ పరిధిలో నేరాలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దొంగతనాల నివారణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాత్రివేళల్లో తనిఖీలు, పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.అనుమానాస్పద కదలికలపై పోలీసుల నిఘా కొనసాగుతుందని, నేరాలకు పాల్పడే వారిని సాంకేతిక పరిజ్ఞానం, ఫింగర్‌ప్రింట్ డేటా ఆధారంగా గుర్తించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సూచించారు. తమ ఇళ్లతో పాటు వ్యాపార సముదాయాలు, గోదాములు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రాత్రివేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.తూప్రాన్‌లో నేరాల నియంత్రణకు పోలీసుల నైట్ పెట్రోలింగ్.. దొంగల కదలికలపై డేగకన్ను.. ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోంది.తనిఖీల్లో సీఐ, ఎస్ఐలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

---

# వ్యవసాయ పొలంలో విషాదం..





## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 06:**

వెల్దుర్తి మండలం షెరిల్లా గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పొలంలో గడ్డి కోస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామానికి చెందిన మిర్జాపల్లి రఘుపతి (29) మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఆదివారం ఉదయం గడ్డి కోసే యంత్రంతో గ్రామానికి చెందిన బండ మల్లేష్ వ్యవసాయ పొలానికి వెళ్లిన రఘుపతి, మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో గడ్డి కోస్తుండగా సమీపంలోని స్టార్టర్ బాక్స్‌కు సంబంధించిన విద్యుత్ వైర్లు తగిలాయి. దీంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురైన రఘుపతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై సమాచారం అందుకున్న ఎస్ఐ కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆటల పోటీలు

















**మెదక్ (ప్రజాజ్యోతి)**

ఈరోజు నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి  కళాశాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్  అజయ్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ సీనియర్ నేషనల్ అండ్ ఏడవ సీనియర్ మిక్స్డ్ నేషనల్ రాక్ బాల్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి  మరియు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి  పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది....ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రాక్ బాల్ ప్రెసిడెంట్ శివ కుమార్ , ఆల్ ఇండియా రాక్ బాల్ జనరల్ సెక్రెటరీ భూపేందర్ సాగువన్  మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**రాయికోడ్ సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలను కలిసి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అవగాహన కల్పిస్తూ బాకీ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే బాకీ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్, సర్పంచ్ రాధా తుకారం, ప్రధాన కార్యదర్శి శంకర్, సంగమేశ్వర్, రాజు, రాములు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# కృష్ణ బృందావన్ కాలనీ లో ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం

## - 53 ఓట్ల మెజారిటీతో గెలుపు..

## అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి

**అమీన్‌పూర్(ప్రజాజ్యోతి)**
అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ బృందావన్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 307 ఓట్లు పోలవగా.. ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్‌కు 180 ఓట్లు లభించాయి. దీంతో ప్రత్యర్థి ప్యానెల్‌పై 53 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ సభ్యులు, వారి మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శరత్, కోశాధికారిగా త్రినాథ్‌బాబు, జాయింట్ సెక్రటరీగా యోగేందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రేవంత్ ఎన్నికయ్యారు.

**అభివృద్ధికి ప్రాధాన్యం**
నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు కాలనీ వాసులు అభినందనలు తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ తదితర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు. కాలనీ వాసుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.కాలనీకి సంబంధించిన సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన చోట సమష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమపై నమ్మకం ఉంచి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.



# అసమానతలను లేని సమాజాన్ని నిర్మిద్దాం అబ్రహం మాదిగ

**జహీరాబాద్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి న్యూస్ )**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఆదివారం జహీరాబాద్ నియోజక వర్గంలోని మండలాల ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం ఎన్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సమాజంలో ఎలాంటి వివక్షత లేకుండా అన్ని సామాజిక వర్గాల సమస్యల పరిష్కారానికి వ్యక్తులను ఉద్యమ శక్తులుగా మర్ చాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు అబ్రహం






మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం మొగుడంపల్లి అధ్యక్షులుగా నిర్మల్ మాదిగ, జహీరాబాద్ మండలం అధ్యక్షులుగా విజయ్ అమల్ మాదిగ, ఝరాసంగం మండల అధ్యక్షులుగా మైకల్ రాజు మాదిగ, కోహిర్ మండల అధ్యక్షులుగా దయానంద్ మాదిగలను నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో అన్ని విభాగాల సంస్థాగత నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మాజీ ఉపాధ్యక్షులు, పద్మారావు మాదిగ మాజీ సహాయ కార్యదర్శి, సుదర్శన్, మధు, బన్నీ, కిరణ్ చింటూ, ఎరపుల తరుణ్ శరణప్ప, బి.సుమన్, సుకుమార్, దిలీప్, జీవన్, కిషోర్, భరత్, ప్రకాష్, మనోజ్, నాని, నర్సిశీములు, రవికుమార్, సందీప్, చంటి, రఘు, రాజు, నరేష్.అఖిల్, ప్రసన్న, వినయ్, పాల్, సునీల్, నోహ, సంగన్న, లడ్డు, సందీప్, శాంత్ లు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట

## - బొమ్మరెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో

## గ్రంథాలయ అధ్యయన కేంద్రం ప్రారంభం

**అందోల్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసే లక్ష్యంతో చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో సర్వోదయ గ్రామ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ అధ్యయన కేంద్రాన్ని ఆదాయపన్ను శాఖ కమిషనర్ ఐఆర్ఎస్ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞాన కేంద్రం అన్నారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా చరిత్ర, విజ్ఞానం, సాధారణ జ్ఞానం, ప్రముఖుల జీవిత చరిత్రలు, పోటీ పరీక్షల పుస్తకాలను చదవాలని సూచించారు. నిరంతర అధ్యయనంతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం కామారెడ్డిగూడెంలోని భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని దర్శించుకున్న ఆయన పల్లె ప్రకృతివనాన్ని సందర్శించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, వసతి గృహ అధికారి భవాని, రాములు, దేవిదాస్, ఆలూరి బ్రహ్మానందరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# హామీల అమలుపై బీఆర్ఎస్ నిరసన

# జోగిపేటలో 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ

**అందోల్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జోగిపేటలో ఆదివారం 'కాంగ్రెస్ బాకీ కార్డుల'ను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కలిసి హామీల అమలుపై అవగాహన కల్పించారు.మహిళలు, రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు





గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి శివశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, సార శ్రీధర్, బిర్ల శంకర్, ఇమ్రాన్ ఖాన్, శంకర్‌రావు, పల్లె వెంకటరమణ, ఎర్రగొల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

---

# బడంపేట రాచన్న స్వామి ఆలయంలో

# డాక్టర్ సిద్ధం.ఉజ్వల్ రెడ్డి ప్రత్యేక పూజలు

**జహీరాబాద్ సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి న్యూస్)**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల పరిధిలోని ప్రసిద్ధ బడంపేట రాచన్న స్వామి ఆలయంలో రాష్ట్ర కాంగ్రెస్





నాయకులు డాక్టర్ సిద్ధం. ఉజ్వల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక అర్చనలు జరిపించి వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజక వర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యా లు, సుఖసంతోషా లతో వర్ధిల్లాలని, ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగా రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, కోహీర్ మున్సిపల్ చైర్మన్ అశోక్, కోహీర్ మరియు జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న పాటిల్, నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షద్, జహీరాబాద్, కోహీర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్లు శిరీష సురేందర్ రెడ్డి, జావిద్, సర్పంచ్ దయానంద్ పాటిల్, కోహీర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముజఫర్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, జావిద్, అరుణ్ కుమార్, జమిలోద్దీన్, అక్రమ్ లతో పాటు వివిధగ్రామాల సర్పంచ్‌లు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

## - ప్రైవేటీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదు

## - డాటా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ మొహమ్మద్ మొహినోద్దీన్




**సంగారెడ్డి, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి:**
ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా ప్రైవేటీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డాటా) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ మొహమ్మద్ మొహినోద్దీన్ అన్నారు. విద్యారంగ సమస్యలను ప్రజలు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు డాటా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్‌లో భాగంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మొహమ్మద్ మొహినోద్దీన్,ప్రొఫెసర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం విదేశీ విశ్వవిద్యాలయాలను




రాష్ట్రానికి ఆహ్వానించడం సరికాదని ఆయన విమర్శించారు. విద్య, వైద్యం ప్రజలకు అత్యంత ప్రాథమిక అవసరాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ వైపు నడిపిస్తూ మార్కెట్ శక్తులకు అప్పగిస్తున్నాయని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చడం వల్ల పెట్టుబడిదారులు ఈ రంగంలోకి ప్రవేశించారని అన్నారు. విద్యారంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వానికి భిన్నంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు.తెలంగాణ ముఖ్యమంత్రి విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి ఆహ్వానించడం వల్ల ఇప్పటికే ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తే మరిన్ని ఉచిత పథకాల అవసరం ఉండదని అన్నారు.ఈ సందర్భంగాప్రొఫెసర్ కె. వై. రత్నం మాట్లాడుతూ.. పేద, ధనిక తేడాలు లేకుండా అందరికీ సమాన విద్య అందించేందుకు దేశంలో కామన్ స్కూల్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగాదేవరశెట్టి రజిత మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మూఢనమ్మకాలను పెంపొందించే విధానాలకు బదులుగా శాస్త్రీయ విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటదాసు మారేడు మాట్లాడుతూ... ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న సుమారు 70 శాతం అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయానికి జీతభత్యాలు అందేలా శాలరీ రెగ్యులేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ నవోదయ సిద్దు మాట్లాడుతూ...తెలంగాణకు వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ పద్మారావు, దేవరశెట్టి రజిత, రిటైర్డ్ డీఎస్పీ ఎం. గంగాధర్, అడ్వకేట్ మంజులాదేవి, డాటా ఉపాధ్యక్షులు ఎం. ఎన్. నరసయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. పెరుక భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

---

## నారాయణఖేడ్ డివిజన్ టి.యు.డబ్ల్యు.జే. ఉపాధ్యక్షుడిగా రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

### - పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా: రమేష్ గౌడ్



**కల్హేర్, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి.యు.డబ్ల్యు.జే.) నారాయణఖేడ్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా కల్హేర్ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నారాయణఖేడ్‌లో నిర్వహించిన యూనియన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, ఉపాధ్యక్ష పదవికి రమేష్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జర్నలిజం రంగంలో గత కొన్నేళ్లుగా సీనియర్ రిపోర్టర్‌గా సేవలందిస్తున్న రమేష్ గౌడ్ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అదే విధంగా పాత్రికేయుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తున్నారు. ఆయనను నారాయణఖేడ్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడంపై పలువురు తోటి పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యూనియన్ నాయకులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.నారాయణఖేడ్ డివిజన్‌లో టి.యు.డబ్ల్యు.జే.ను మరింత బలోపేతం చేసేందుకు సహచర పాత్రికేయుల సహకారంతో కృషి చేస్తానని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

## సదాశివపేటలో పోలీసులు మెరుపు దాడి చేశారు. పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేసి తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు.



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**
సదాశివపేట పట్టణ పరిధిలో పేకాట రాయుళ్లపై పోలీసులు విరుచుకుపడ్డారు. శ్మశాన వాటిక వెనకాల ఉన్న పాడుపడ్డ షెడ్‌లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్ఐ లక్ష్మారెడ్డి తమ సిబ్బందితో కలసి వ్యూహాత్మకంగా దాడి చేశారు.ఈ మెరుపు దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. నిర్బంధించిన వారిలో చౌదరి ప్రకాష్, చీల వీరేశం, గొంటెల నరేందర్, చినమల శ్రీనివాస్, అల్గొల సతీష్ కుమార్, అల్లం నాగరాజు, ఎగమామిడి శ్రీనివాస్, బొడగమ్మ వీరేశం, బంటు మహేశ్ కుమార్ ఉన్నారు. వీరంతా సదాశివపేట వాసులుగా పోలీసులు గుర్తించారు.వారి స్థావరం నుంచి రూ. 23,000 నగదుతో పాటు 10 సెల్ ఫోన్లు, 6 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ వెంకటేష్ వెల్లడించారు.పట్టణంలో కానీ, మండల పరిధిలో కానీ అక్రమ జూదం, పేకాట లేదా ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

# ప్రతి చిన్నారికి విద్య అందాలి

## - విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## - విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని నియమించాలి

## - ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థ

**సంగారెడ్డి, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి:**

ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థ డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం అమలు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ నిర్లక్ష్యం, వాటి పరిష్కార మార్గాలపై సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనంలో మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను సకాలంలో అందించాలని కోరారు. విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని నియమించి, విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. విద్యా హక్కు చట్టం ద్వారా విద్యార్థులకు కల్పించిన హక్కులు పూర్తిస్థాయిలో అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.






### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డాటా) చైర్మన్ ప్రొఫెసర్ వెంకట్ దాస్, అధ్యక్షులు మొయినుద్దీన్, ఓయూ అధ్యక్షులు శ్రీనివాసులు, సభ్యులు రజీత, మంజుల రెడ్డి, ప్రొఫెసర్ వెంకట్ దాస్, పెరియార్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కర్రె మల్లేష్, హైకోర్టు అడ్వకేట్ పద్మారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలంటే ఉపాధ్యాయులకు అవసరమైన సౌకర్యాలు, బోధనకు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తలారి కుమార్, రాష్ట్ర కార్యదర్శులు కె. దత్తా రెడ్డి, ఎన్. ఆనంద్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబు రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాల్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాయిలు, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు, బాద్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యంగా ఉద్యమిస్తేనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి:**




జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయి నుంచి గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని టీయూడబ్ల్యూజేఐజేయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన టీయూడబ్ల్యూజేఐజేయూ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలు, సంఘం బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రత్యేకంగా నమోదు చేసి, జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఆరోగ్య భద్రత కల్పించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.చిన్న, మధ్య తరహా పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా, ఫొటో జర్నలిస్టులకు కూడా సమాన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ విస్తరణతో పాటు మండల స్థాయి కమిటీలను మరింత క్రియాశీలం చేసి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ మాట్లాడుతూ..జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘటిత శక్తే ప్రధాన బలమన్నారు. జర్నలిస్టులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, వృత్తి విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. సమస్య ఏ ఒక్క జర్నలిస్టుదైనా దానిని యూనియన్ సమస్యగా భావించి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రతినిధి బాసిత్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు సిద్దన్న పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాండ్ల అనిల్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మతీన్, ఆర్. సత్యనారాయణ రెడ్డి, మల్లేశం, జాయింట్ సెక్రటరీలు ఉల్లిగడ్డల శివకుమార్, శ్రీనివాసరెడ్డి, ఎం.ఏ. రవూఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు విలాస్, విల్సన్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆసిఫ్, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, కోశాధికారి శ్రీధర్ జైన్, చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం ప్రధాన కార్యదర్శి చవాన్ ఈశ్వర్, కోశాధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు నజీర్, సదాశివపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హాజీ, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

---

# బాకీ కార్డ్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.

## పైతర సాయికుమార్.



**మునిపల్లి సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):**

మునిపల్లి మండలం పెద్ద గొప్లారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ



ఆధ్వర్యంలో బాకీ కార్డ్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ ఆదివారం మునిపల్లి మండలం గోపులారం గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు బాకీబడ్డ హామీలను నెరవేర్చాలని గోపులారం గ్రామంలో ఇంటింటికి బాకీ కార్డ్స్ మాజీ సర్పంచులు దండు బక్కన్న భాగన్న నాయకులతో కలిసి ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలను మోసం చేసే పార్టీ అని ప్రజలను వంచించే పార్టీ అని ప్రజలను దగా చేసే పార్టీ అని ప్రజలను మభ్య పెట్టే పార్టీ అని అలాంటి పార్టీని ప్రజలు నమ్మి మోసపోయారని రైతులను మహిళలను వృద్ధులను యువకులను కార్మికులను బీసీలను దళితులను అన్ని రకాల ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని పరిపాలించే హారత కోల్పోయిందని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కెసిఆర్ ప్రభుత్వాన్ని తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జోగు చంద్రయ్య మాజీ ఉపసర్పంచ్ శివరాజ్ నన్ను పటేల్ ఆంజనేయులు బేగారి నర్సింలు పృథ్వీ రాజ్ వార్డు మెంబర్లు సంజు మొగులయ్య నైకోటి శేఖర్ నాయకులు మొహీన్ పటేల్ గొల్ల చెంద్రయ్య రాచన్న తదితరులు పాల్గొన్నారు.